విషయము నెం 113 :



విషయము :- సర్వే నెం. 11/1 మరియు 120 లో పురుషోత్తపురం - పంచాయితీకి చెందిన లక్ష్మీపురం గ్రామములో శ్రీ కె.ఎస్.ఎన్.ప్రసాదు గారి యింజనీరింగు మరియు ప్రెస్డ్ పరిశ్రమ ప్లానులను డవలప్‌మెంటు కాస్టు చెల్లించు షరతుపై ఆమోదము కొరకు.

---

ఎజెండా నోటు :

జనరల్ మేనేజరు, జిల్లా పరిశ్రమల కేంద్రము, విశాఖపట్నం వారు, సర్వే నెం. 11/1 మరియు 120లో పురుషోత్తపురం పంచాయితీకి చెందిన లక్ష్మీపురం గ్రామములో శ్రీ కె.ఎస్.ఎన్.ప్రసాదు గారు స్థాపించిన యింజనీరింగు మరియు ప్రెస్డ్ పరిశ్రమ ప్లానులను ఆమోదము కొరకు పంపియున్నారు.

ఆ ప్లానులను కుణ్ణముగా పరిశీలించి కనుగొనినదేమనగా ధరఖాస్తుదారుడు పరిశ్రమను స్థాపించి సిమ్మెంటు కాంక్రీటు పోలును ఉత్పత్తి చేయుచూ ఆంధ్ర ప్రదేశ్ స్టేటు విద్యుత్‌చ్ఛక్తి బోర్డు వారికి సరఫరా చేయుచున్నారు. పై అఫామీ వద్ద నుండి డవలప్‌మెంటు ఛార్జీలు క్రింద రూ. 12,693/- మరియు అనధికార కట్టడమునకు అపరాధ రుసుముగా రూ. 5,000/- (కాంపౌండింగు ఫీ) మొట్టమొదట వసూలు చేసినందున పై పరిశ్రమ ప్రతిపాదనను క్రమబద్ధము చేయవలసి యున్నది. ఈ ధరఖాస్తు దారుని పరిశ్రమను చిన్న తరహా పరిశ్రమల క్రింద నమోదు చేస్తూ పరిశ్రమల కేంద్రము వారిచ్చిన సర్టిఫికేటును తెచ్చి దాఖలు చేసిరి. ఈ ధరఖాస్తుదారునకు రూ. 1,52,720/-లు (రూపాయిలు ఒక లక్ష యేబది రెండు వేల యేడువందల యిరువది) డవలప్‌మెంటు కాస్టు చెల్లించ వలసి యున్నదని తెలియచేసిన పిమ్మట ధరఖాస్తుదారుడు పెట్టుకున్న అర్జీలో పై తెల్పిన చెల్లించవలసిన సొమ్ము అతనికి చాలా అదనపు భారముగా వ్యక్తము చేస్తూ, పై తెల్పిన పైకము మొత్తము పూర్తిగా తొలగించవలసిందిగా విన్నవించుకొనెను. పై ధరఖాస్తుదారుని విన్నపమును దృష్టిలో నుంచుకొని, రూ. 20/- లక్షలకు లోపు పెట్టుబడితో స్థాపించిన పరిశ్రమలు చిన్న తరహా పరిశ్రమల జాబితాలోకి వచ్చుట వలననూ విశాఖ నగర చుట్టూ ప్రక్కల యిటువంటి చిన్నతరహా పరిశ్రమలు అభివృద్ధి స్థాపనకు ప్రోత్సహించి, ఉత్సాహకలను యిచ్చు అవసరము ఎంతైనా వున్నది. కావున చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు వచ్చు ధరఖాస్తుల విషయములో రూ. 20,000/- (రూపాయిలుయిరువది వేలు) డెవలప్‌మెంటు కాస్టును వసూలు చేయునట్లు ఖచ్చితమైన నిర్ణయము తీసుకోవలసి యున్నది.

కనుక శ్రీ కె.ఎస్.ఎన్.ప్రసాదు గారి సర్వే నెం. 11/1 మరియు 120 లక్ష్మీపురంలో స్థాపించిన ఈ పరిశ్రమకు రూ. 20,000/-లు డవలప్‌మెంటు కాస్టును చెల్లించు షరతుపై క్రమబద్ధము చేయుటకునూ మరియు యిటుపై యిటువంటి చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు వచ్చు ధరఖాస్తుల విషయములో రూ. 20,000/- డవలప్‌మెంటు కాస్టును ఖాయ పరచి వసూలు చేయు విషయమును నగరాభివృద్ధి సంస్థ ఆమోదమునకు ఉంచడమైనది.

ree w/-tue
24/10/87

**SUBJECT NO.113**

Resolved to regularise the installation of Sri K.S.N. Prasad in S.No.11/1 and 120 of Lakshmipuram subject to payment of development cost @Rs.5/- per sq.yard and also resolved to charge Rs.5/- per Sq.yard for development cost in future for all small scale industries.

[signature] 24/10/87.
CHAIRMAN

లక్ష్మీపురం గ్రామమునందు సర్వే నెంబరు 11/1 మరియు 120 లో శ్రీ కె.యస్.యన్. ప్రసాద్ గారు స్థాపించిన చిన్న తరహా పరిశ్రమ స్థాపనలను చదరపు గజము ఒక్కింటికి రూ.5/-(రూపాయలు ఐదు) చొప్పున అభివృద్ధి సుంకము చెల్లించునట్లు క్రమబద్ధీకరణ చేయుటకు మరియు రాబోవు చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు పెట్టు దరఖాస్తుదారులనుండి చదరపు గజమునకు రూ.5/-(రూపాయలు ఐదు) చొప్పున అభివృద్ధి సుంకము వసూలు చేయుటకు తీర్మానించడమైనది.

[illegible]
24/10.